వ్యాక్సిన్ ఘటనపై దర్యాప్తు

- నిపుణుల కమిటీ ఏర్పాటు
- సోమవారం కల్లా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం
- పిహెచ్‌సిలలో ట్రమడాల్ మాత్రల తొలగింపు
- మాత్రల స్థానే సిరప్, డ్రాప్‌ల సరఫరా

మన తెలంగాణ / హైదరాబాద్ : నగరంలోని నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ అనంతరం మాత్రలతో వికటించిన చిన్నారుల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై పలు మార్గదర్శకాలను జారీ చేయడంతో పాటు ఈ ఘటనపై దర్యాప్తు జరిపి సోమవారంకల్లా నివేదిక ఇచ్చేలా 11 మంది సభ్యులతో నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. డాక్టర్ సహా ఐదుగురు సిబ్బందిని విధుల నుంచి తొలగించడంతో పాటు సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేసింది. మరికొద్దిమంది బాధ్యులైన వైద్య సిబ్బందిపై కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలకు కూడా వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంఘటన జరగడానికి దారితీసిన కారణాలు, పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ చైర్‌పర్సన్‌గా నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా ప్రజారోగ్య సంచాలకులు వ్యవహరిస్తారు. రాష్ట్ర ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్, ఇమ్యునైజేషన్ జాయింట్ డైరెక్టర్, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల ఫార్మకాలజీ అధిపతులు, ఒక పిల్లల వైద్య నిపుణులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, మరో ఇద్దరు ఫార్మసిస్టులతో ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. టీకాల నిర్వహణతీరు, రికార్డులను ఈ కమిటీ సమీక్షించడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఉప కేంద్రాల్లో ఔషధాల నిల్వకోసం అవలంబిస్తున్న విధానాలు, అందుబాటులో ఉన్న యంత్రాంగం, ఔషధాల జాబితా వివరాలు, అందులోనివి భౌతికంగా అందుబాటులోనే ఉన్నాయా, సకాలంలో ప్రభుత్వానికి ఇండెంట్ ఇస్తున్నాయా, ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం వచ్చిన రోగుల అడ్రస్, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్‌లను తప్పనిసరిగా తీసుకునే విధానం అమలవుతోందా తదితరాలన్నింటిపై ఈ కమిటీ అధ్యయనం చేసి అవసరాన్ని బట్టి సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది. ఈ నెల 11 నాటికి నిపుణుల కమిటీ సమగ్ర నివేదికను సర్కారుకు స మర్పించాలని ఆ ఉత్తర్వుల్లో శాంతికుమారి ఆదేశించారు.

కేంద్ర వైద్య బృందం ఆగ్రహం

నాంపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో వ్యాక్సిన్ తదనంతరం తలెత్తిన ఆందోళనకర పరిస్థితిని అధ్యయనం చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖకు అనుబంధంగా ఉన్న ఇమ్యునైజేషన్ టెక్నికల్ సపోర్ట్ యూనిట్‌కు చెందిన డాక్టర్ దీపక్ పొలపాకర, ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వికాస్ మదన్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కృష్ణకుమార్ సహా మరో ప్రతినిధి శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. శిశువులకు వ్యాక్సిన్ అనంతరం పారసిటమాల్ బదులు ట్రమడాల్ మాత్రలు వేయడంపైనా, సిరప్, డ్రాప్‌లను అందజేయడానికి బదులు మాత్రలు ఇవ్వడం పైనా ఈ బృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాష్ట్ర వైద్యాధికారులను ప్రశ్నించింది. ప్రసార మాధ్యమాల్లో ఈ వార్తను చదివిన అనంతరం కేంద్ర ప్రభుత్వమే సరఫరా చేస్తున్న పెంటావాలెంట్ వ్యాక్సిన్‌లో పొరపాటేమైనా ఉందేమోననే కోణంలో అధ్యయనం చేసింది. అనంతరం నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్యస్థితిని పరిశీలించింది. ఇంత నిర్లక్ష్యపుతుంటే వైద్యాధికారులు అప్రమత్తం లేక పోవడంపై అసహనం వ్యక్తం చేసింది.

తక్షణం తీసుకోవాల్సిన చర్యలు

సంఘటన నేపథ్యంలో రాష్ట్ర వైద్యారోగ్య ముఖ్య కార్యదర్శి శాంతికుమారి తాజా స్థితిగతులను పరిశీలించి,తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకాలను జారీ చే శారు.

- ఈ నెల 18 కల్లా రాష్ట్రంలోని అన్ని పిహెచ్‌సిల్లో పారసిటమాల్ సిరప్‌ను, డ్రాప్‌లను సిద్ధం చేయాలి.
- ఈ నెల 10కల్లా ట్రమడాల్ మాత్రలను వినియోగంలో లేకుండా ప్రభుత్వం ఉపసంహరించాలి. ట్రమడాల్ మాత్రలను, ఇంజక్షన్ల సరఫరాను నిలిపివేయాలి.
- వచ్చే నెల 8నుంచి ట్రమడాల్ మాత్రల సైజును తగ్గించాలి. వాటి ప్యాకేజింగ్ కలర్‌ను మార్చాలి.
- నాంపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ సంఘటనకు బాధ్యులైన మెడికల్ ఆఫీసర్, ముగ్గురు ఏఎన్ఎంలు, ఒక ఫార్మసిస్ట్‌ను విధుల నుంచి తొలగించాలని ప్రజారోగ్య డైరెక్టర్‌ను ఆదేశించారు. సూపర్‌వైజర్, ఎస్‌పిహెచ్‌ఓ, డిఐవోలపై కేసులు నమోదు చేయాలని, ఇతర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయండి

వీడియో కాన్ఫరెన్సులో సిఇఒ రజత్ కుమార్

మన తెలంగాణ/హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటి వరకు 8691 బ్యాలెట్ యూనిట్లు, 7189 కంట్రోల్ యూనిట్లు, 4761 వివిప్యాట్‌లు మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్‌సి)ని పూర్తి చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రజత్ కుమార్ తెలిపారు. సచివాలయంలో హెచ్ బ్లాక్‌లోని తన చాంబర్ నుంచి డిఇఒలతో సిఇఒ శుక్రవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇవిఎంలు, వివిప్యాట్‌లు వాటికి ఎఫ్ఎల్‌సి పూర్తిపై చర్చించారు. త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల కానున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి సాంకేతిక ఇబ్బందుల్లేకుండా ఉన్న 14,344 బియూలకు, 12,042 కంట్రోల్ యూనిట్లకు, 12,536 వివిప్యాట్‌లకు ఎఫ్ఎల్‌సి చేపట్టారు. అన్ని జిల్లాల కలెక్టర్లు 10,021 బియూలకు, 8445 సియూలకు, 5075 వివిప్యాట్‌లకు ఎఫ్ఎల్‌సి చేపట్టినట్లు డిఇఒలు వివరించారు. దాదాపు 750 చొప్పున బి యూలు, సియూలు, 332 వివిప్యాట్‌లు ఎఫ్ఎల్‌సిలో రిజక్ట్ అయినట్లు సిఇఒకు నివేదించారు. కొత్త ఓటర్లను చేర్పించేందుకు ప్రభావంతంగా పనిచేయాలని ఆదేశించారు.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ, వికారాబాద్ జిల్లా
ఇ-ప్రొక్యూర్.CTN నెం. DB/HD/16/2018-2019, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేదీ : 05.03.2019.
వికారాబాద్ జిల్లాలో రహదారి పనులకు(04) అత్యవసర మరమ్మతులు చేపట్టుట కొరకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ మొత్తం : రూ.22.00 లక్షలు, టెండరు స్వీకరణ కొరకు ఆఖరి తేదీ మరియు సమయం : 13.03.2019న మ.3.00 గం.ల వరకు, నిబంధనలు మరియు షరతుల కొరకు https://tender.telangana.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌కు లాగాన్ కండి.
సం/- జిల్లా, ఆర్&బి అధికారి, (కార్యనిర్వాహక ఇంజనీర్), వికారాబాద్ జిల్లా
Ro No.3106-DP/CL/ADVT/1/2018-19, Dt: 08.03.2019

తెలంగాణ ప్రభుత్వము
పోలీస్ శాఖ, CAR Hqrs, హైదరాబాద్
నెం. CAR/A3/532/2019, టెండరు నోటీసు తేదీ: 08.03.2019,
హైదరాబాద్, చేపట్టబుర్జు సిఆర్ హెడ్ క్వార్టర్స్ సిటీ మౌంటెడ్ పోలీస్ గుర్రముల కొరకు 01.04.2019 నుండి 31.03.2020 నుండి కొరకు అమలులో ఉండునట్లు 2018-2019 ఆర్థిక సంవత్సరం నందు "రాజా" సరఫరా కొరకు మరియు ఇతర బలమైన గ్రామ, ఓట్స్, బార్లీ, గోధుమపొట్టు, మల్టి విటమిన్స్, బూసర్, క్యారెట్, ఎండు గడ్డి, పచ్చి గడ్డి, ఉప్పు పెట్టడి, గుర్రపు నాడలు మొదలు ఖరీదా సరఫరా కొరకు దిగువ సంతకందారుచే సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. అదనపు పోలీస్ కమిషనర్, సిఆర్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్‌వారికి 22.03.2019న లేదా అంతకుముందు సా.4.00 గం.లోగా చేరవలెను. అవి టెండరుదారుల సమక్షమునందు హైదరాబాద్, చేపట్టబుర్జు సిఆర్ హెడ్ క్వార్టర్స్ వద్ద 22.03.2019న మ.12.30 గం.లకు తెరువబడును. టెండరు ఫారము వివరములతో కూడిన నిబంధనలు మరియు షరతులు కలిగిన సరఫరా చేయవల్సిన షెడ్యూల్ బిడ్‌లు ఈ కార్యాలయమునుండి 11.03.2019 నుండి 19.03.2019 వరకు పొందవచ్చును.
సం/- అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్, సిఆర్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్ సిటీ
Ro No.3101-DP/CL/ADVT/1/2018-19, Dt: 08.03.2019

KVB
ది కరూర్ వైశ్యా బ్యాంక్
బంగారు నగల వేలం ప్రకటన
మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు వారి తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ ధరఖాస్తులో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల ఆధరణములను క్రింద కనబరిచిన బ్రాంచి ఆవరణములో తేదీ : మార్చి 19, 2019 న మ॥ 3.00 గం॥లకు వేలం చేయబడును.
జూబ్లీహిల్స్ బ్రాంచి : షాప్ నెం. 265బి, కీర్తి మన్సన్, రోడ్ నెం. 10, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ రోడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. ఫోన్: 040-23546163.

ఖా నెం	ఖాతాదారుని పేరు అడ్రస్	స్థూల బరువు (గ్రాములలో)	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)
1	ఎం. అనురాధ, ఫ్లాట్ నెం.203, క్లాసిక్ కోర్ట్ అపార్ట్‌మెంట్స్,ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్ - 500 018.	468.4 351.4	11,76,000/- 8,82,000/-	1,17,600/- 88,200/-

ముఖ్యమైన నియమ నిబంధనలు:
1. పైన తెలిపిన ఋణగ్రహీతకు జారీ చేసిన నోటీసులు అవి ఏకారణము చేతనైనను తిరిగి వచ్చినచో దీనినే ఆఖరి నోటీస్‌గా భావించబడును.
2. ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
3. ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మ॥ 2.00 గంటల వరకు మాత్రమే స్వీకరించబడును.
4. విజయవంతమైన పాటదారుడు వేలం తేది సా॥ 4.00 గంటలలోగా ధరావత్తు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను.
5. నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు.
6. ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు.
7. పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులను ప్రభుత్వం రాలు చేయుట తప్పనిసరి.
8. ఇతర ముఖ్య నియమనిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు.
9. ఆధరణాల అమ్మకంపై GST వర్తించును.
తేదీ: 08.03.2019, ప్రదేశం: హైదరాబాద్ సం/- బ్రాంచి మేనేజర్

punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ కార్యాలయం : 6-1-73, ఎసూర్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్ : (040) 23235212, 23230911, 23243072(టి), ఫ్యాక్స్ : (040)-23233295.
ఇ-మెయిల్ : cohydsamd@pnb.co.in
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
అది అలా ఉండగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందరి సెక్షన్ 13తో చదవబడుతూ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీనుండి 60 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించు తేదీ: 01.12.2018 వరకు రూ.15,61,473.17 (రూపాయలు పదిహేను లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల డెబ్బై మూడు మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, బకాయిలు మరియు ఇతర ఛార్జీలు తిరిగి చెల్లించువరకుగాని రుణగ్రహీత : శ్రీ చరలవాడ సునిల్ కుమార్‌ను కోరుతూ, తేదీ : 01.12.2018తో డిమాండ్ నోటీసు జారీ చేసారు.
రుణగ్రహీత రుణకాయిని తిరిగి చెల్లించులలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4)క్రింద ఇవ్వబడి/ ఇవ్వబడు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 2019 సంవత్సరం మార్చి 7వ తేదీన స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకొరకి తెలియజేస్తూ ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది.
సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు ఇరువారని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనను రూ.15,61,473.17 (రూపాయలు పదిహేను లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల డెబ్బై మూడు మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలు తిరిగి చెల్లించువరకుగాని దిగువ తెలియజేయబడిన మొత్తం కొరకు + డిమాండ్ నోటీసు తర్వాత ఇప్పటికి చెల్లించిన మొత్తముల తగ్గింపుతో 01.12.2018 నుండి అందు పిది వడ్డీ మరియు ఖర్చులు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉందునని ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకొన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
స్థిరాస్తి వివరణ : రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, శ్రీరాదేగూడ గ్రామం & జి.పి. వద్ద సర్వే నెం.లు : 46, 47 మరియు 48 సందున్న ప్లాట్ నెం.651 మరియు 652 సందు 800 చ.గ.ల విస్తీర్ణం కలిగిన భూమి మొత్తము నుండి అవిభాజ్యమాలాగా గల 22 చ.గ.ల భూమితో 950 చ.అ.ల విస్తీర్ణం కలిగిన ప్లింత్ ఏరియాతో (రామన్ ఏరియాలు కొలుపుకొని) అంజనేయులు రెసిడెన్సీ యొక్క మొదటి అంతస్తు సందు ప్లాట్ నెం.104గా గల నివాస ప్లాట్ యూనిట్ మరియు సరిహద్దులు : ఉత్తరం : కారిడార్, దక్షిణం : భాళీప్రదేశం, తూర్పు : ప్లాట్ నెం.103, పడమర : సైబోకేన్.
అధీకృత అధికారి
తేది : 07.03.2019, ప్రదేశం : హైదరాబాద్ పంజాబ్ నేషనల్ బ్యాంక్

భారతీయ శక్తి ఇండియన్ బ్యాంక్
కళ్యాణ్ నగర్ బ్రాంచ్, 8-3-168/ఎం/13, కళ్యాణ్ నగర్, వెంచర్ 3, శ్రీ రాం నగర్, యూసఫ్‌గూడ పోస్ట్, హైదరాబాద్-500045. ఫోన్: 040-23835960
అమ్మకం ఉద్దేశించి ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద అమ్మకమునకు ఉద్దేశించి ప్రకటన.
1) రుణగ్రహీత & తనఖాదారు: శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ తండ్రి ముహ్మద్ సంపత్‌ఖాన్, ఇ.నం. 8-3-228/678/1388/ఎ, శ్రీరాంనగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045.
2) హామీదారు: శ్రీ ముహ్మద్ సుజయత్ అలి తండ్రి ముహ్మద్ సంపత్‌ఖాన్, ఇ.నం. 8-3-228/678/1388/ఎ, శ్రీరాంనగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045.
విషయము: ఇండియన్ బ్యాంక్, కళ్యాణ్ నగర్ బ్రాంచ్‌లో శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ పేరున కలిగియున్న గృహరుణ ఖాతా నం. 6034313240 గురించి
ఇండియన్ బ్యాంక్, కళ్యాణ్ నగర్ బ్రాంచ్ నుండి క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను, ఇకముందు ఆస్తులుగా వ్యవహరించెదరు, తనఖా పెట్టి శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ రుణసదుపాయము పొందినారు. కాని శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ బకాయి మొత్తం బ్యాంకుకు తిరిగి చెల్లించులలో విఫలమైనారు. కావున సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకముందు చట్టముగా వ్యవహరించెదరు)లోని సెక్షన్ 13(2) క్రింద శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ మరియు ఇతరులకు తేది: 20.08.2015తో అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు నోటీసులో బకాయి మొత్తం అనగా రూ. 17,55,476/- (రూపాయలు పదిహేడు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల డెబ్బై ఆరు మాత్రమే) మరియు తేది: 01.07.2015 నుండి వడ్డీతో నోటీ వరకు వడ్డీ, ఇతర ఛార్జీలు మరియు వ్యయములతో తిరిగి చెల్లించమని కోరడమనది. కాని శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ మరియు ఇతరులు పైన తెలిపిన డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును చెల్లించులలో విఫలమైనారు. పైన తెలిపిన డిమాండ్ నోటీసును పలుమార్లు రెపర్ చేసిననూ శ్రీ ముహ్మద్ అర్షద్ అయాజ్ తిరిగి చెల్లించులలో విఫలమైనారు. కావున చట్టపరమైన చర్యలను తీసుకొను నిమిత్తం సదరు చట్టము క్రింద అధీకృత అధికారి క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను తేది: 28.10.2015న స్వాధీనము చేసుకోవడమైనది. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకుకు చెందిన బ్యాలెన్స్ బకాయి మొత్తములను రాబట్టుకొనుటకు స్వాధీనము చేసుకున్న ఆస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్ముటకు హక్కులు కలిగియున్నారు. అందుకు సంబంధించి అధీకృత అధికారి క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను ఇ-వేలం పద్ధతిలో అమ్ముటకు ఉద్దేశించినారు. సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారము 30 రోజుల తర్వాత అమ్మకమునకు ఉద్దేశించి నోటీసు జారీ చేయుట అవసరము కావున ఈ నోటీసు జారీ చేయడమైనది.
నోటీసు
రావలిసిన బకాయి మొత్తం తేది: 19.02.2019 నాటికి రూ. 24,65,443/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల సంభై మూడు మాత్రమే) + భవిష్య వడ్డీ, ఇతర ఛార్జీలు మరియు వ్యయములు అదనము.
ఈ 30 రోజుల నోటీసు తర్వాత క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను సదరు చట్టము క్రింద 30 రోజుల తర్వాత అధీకృత అధికారి ఏనిమయములోనైన చట్టపరముగా అమ్ముబడును. కావున సదరు రూల్స్‌లోని రూల్ 9(1) మరియు రూల్ 8(6) క్రింద ఇ-వేలము యొక్క ప్రకటనను పేపర్ ప్రచురణ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన తర్వాత సదరు చట్టములోని సెక్షన్ 13 (8) క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అర్హత కోల్పోవుదురని మీకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల యొక్క రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము (ఇఎండి) క్రింద తెలిపిన షెడ్యూల్‌లో నిర్ణయించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఎక్కువ ఆఫర్/బిడ్డర్/బిడ్ చేసిన వ్యక్తికే అమ్మకము ఖరారు చేయబడును. ముందస్తు కారణము తెలుపకుండా బిడ్డు/బిడ్డరు స్వీకరించుట లేదా నిరాకరించుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు.
షెడ్యూల్: అమ్మకమునకు ఉద్దేశించి ఆస్తి యొక్క పూర్తి వివరములు ఈ క్రింది విధముగానున్నది.
రూపాయలు లక్షలలో

తనఖా ఆస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు	పూర్వపు రుణములు
ఎపి, హైదరాబాద్, యూసఫ్‌గూడ, రాజీవ్‌నగర్ వద్ద సర్వే నంలు 128/2, 128/3 మరియు 145/7లోని ప్లాట్ నం. 136లో మున్సిపల్ నం. 8-3-167/ఆర్/136 అవరణములో మొత్తం 726 చుగజలకుగాను 30 చుగాల చొప్పున గల అవిభాజ్య వాటాగాగల భూమిలో 890 చుఅ॥ల ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా కలుపుకొని నిర్మించిన శ్రీ అమాష రెసిడెన్సీ అను పేరుగల భవనములోని 5వ అంతస్తులో ప్లాట్ ఎంసిహెచ్ నం. 8-3-168/ఇ/2/136/502ఐ ప్లాట్ నం. 502 యొదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భాళీ ప్రదేశం, దక్షిణం: ప్లాటునం. 503, తూర్పు: భాళీ ప్రదేశం, పడమర: లాబీ, లిఫ్ట్ మరియు ప్లాట్ నం. 501.	35.00	3.50	ఏమీలేవు

ప్రదేశం: హైదరాబాద్ చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి
తేది: 20.02.2019 ఇండియన్ బ్యాంక్, కళ్యాణ్ నగర్ బ్రాంచ్

కుల వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యం

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తలసాని

మన తెలంగాణ/హైదరాబాద్: కులవృత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆయా వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షలాది కుటుంబాలలో వెలుగులు నింపాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సచివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ఆయన పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ, మత్స్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం విజయ డెయిరీ నూతన ఉత్పత్తులు డ్రింకింగ్ వాటర్, దూద్ పేడ నూతన ప్యాకింగ్, పెట్ జార్లలో నెయ్యి ప్యాకింగ్‌లను ఆవిష్కరించారు. పశు ఆరోగ్య కార్డులను విడుదల చేశారు. ఈసారి 21,189 జల వనరుల్లో 80.69 కోట్ల చేప పిల్లల విడుదలకు ఆమోదం తెలిపే ఫైలుపై తొలి సం తకం చేశారు. ఆ తరువాత కృత్రిమ పద్ధతి ద్వారా వీర్య సరఫరా చేసి లేగదూడలను ఉత్పత్తి చేయుటకు సంబంధించి రూ.47.50 కోట్లతో కరీంనగర్ ప్రాజెక్టుకు అనుమతుల ఫైలుపై సంతకం చేశారు. మంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో విజయ డైరీ నెంబర్ ఒన్ స్థానంలో నిలవడం ఖాయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జీవాల పెంపకంపై ఆధారపడి ఉన్న వారికి రూ.5 వేల కోట్ల ఖర్చుతో గొర్రెల పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సబ్సిడీపై పాడి గేదెలు, ఆవులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పశువైద్య శాలల అభివృద్ధి, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం రూ.12.18 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. పశువుల ఆరోగ్యం, ప్రత్యుత్పత్తి సమాచారం కోసం పశువుల ఆరోగ్య కార్డులను ప్రవేశపెట్టామన్నారు. ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నామన్నారు. మత్స్య సమీకృత అభివృద్ధి పథకం కింద రూ. 700 కోట్ల వ్యయంతో వాహనాలు, పరికరాలను మత్స్యకారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మత్స్య శాఖ కమిషనర్ సువర్ణ, విజయ డెయిరీ చైర్మన్ భూమారెడ్డి, ఎం.డి శ్రీనివాస్‌రావు, గొర్రెలు, మేకల అభివృద్ధి ఫెడరేషన్ ఎం.డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మరో షాక్!

- టిఆర్ఎస్ వైపు చూస్తున్న ఎంఎల్ఎ చిరుమర్తి లింగయ్య
- నేతలపై పెరుగుతున్న అనుమానాలు
- పార్టీ శ్రేణుల్లో ఆందోళనలు
- అగమ్యగోచరంగా కాంగ్రెస్ భవిష్యత్

మన తెలంగాణ/హైదరాబాద్ : మరి కొద్ది గంటల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ హైదరాబాద్ నగరంలో కాలుమోపనున్న సమయంలో ఆ పార్టీకి ఊహించని షాక్ తగులుతోంది. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌తో ఆయన సమావేశమై టిఆర్ఎస్‌లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. కెసిఆర్ సైతం అంగీకరించడంతో ఒకటి రెండు రోజుల్లోనే ఆయన టిఆర్ఎస్ గూటికి చేరడం దాదాపుగా ఖాయమైందని ప్రచారం సాగుతోంది. మరో మూడు రోజుల్లో ఎంఎల్ఎ కోటాలో ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న పరిస్థితుల్లో అప్పటికల్లా టిఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉంది. ఇప్పటికే ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు పార్టీని వీడుతున్నట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఇక చిరుమర్తి లింగయ్య కూడా తన అభిప్రాయాన్ని అధికారికంగా వెల్లడించడమే తరువాయి. కాంగ్రెస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. కాంగ్రెస్ సభ్యులెవరూ చేజారిపోకుండా ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ వలసలు ఆగడం లేదు. ఈ పరిణామాలతో టిపిసిసి నాయకత్వం ఆందోళన చెందుతోంది. శాసనసభ్యులు ఒక్కరొక్కరుగా జారుకుంటుండడంతో ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిచే అవకాశంపై కాంగ్రెస్ పార్